ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 20 మార్చి , 2025 | పేజీలు :08

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



ప్రజాపక్షం / బాన్సువాడ : విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలోఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలం లోని కొత్తబాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రవిందర్ గౌడ్, పుట్ల భాస్కర్, దత్తు, గోపాల్ సింగ్, రాజా గౌడ్, దత్తు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
* యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ నీటి సరఫరా పనులు చేపట్టాలి
* తాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష : జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా త్రాగునీటి సరఫరాల, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగునీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్ సమస్యాత్మకప్రాంతాలు సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలను కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో తక్కువగా త్రాగునీరు అందుతున్న గ్రామాలు,భూగర్భ జలాలు తగ్గడం వల్ల అధికంగా పైప్‌లైన్ నీటిపై ఆధారపడటం వంటి పలు కారణాల వల్ల నీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుండి అవసరమైన నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్‌డిఓ శేషాద్రి, మిషన్‌భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈలు జానకి శేఖర్ రెడ్డి, డి. రాము ఏఈలు ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః మాదక ద్రవ్యాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీసు, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలుంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై సైతం ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇది వరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవేట్ ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ శ్రీనివాస్, డిఎస్పీ మాధవి, డిడబ్ల్యూవో సబిత, డీఈవో జనార్దన్, డిఎంహెచ్‌వో వెంకటరమణ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నరసింహుని రథోత్సవం

* హాజరైన వేలాది మంది భక్తజనం

ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రధాన వేడుకైనా, శ్రీ యోగ, ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం వేలాది మంది భక్తజనం సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు ముందుగా ప్రధానాలయం, అనుబంధ దేవాలయాల్లో పూర్ణాహుతి, హోమ కార్యక్రమాల అనంతరం రథాల ముందు బలి హరణ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 4గంటలకు ఆలయంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వేదపండితులు, అర్చకులు బ్యాండ్ మేళాలతో స్వామివారలను ప్రత్యేక పుష్పాలంకరణతో అందంగా అలంకరించిన మూడు వేరు వేరు రథాలపై ఆసీనులు చేయించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు వరుస క్రమంలో స్వామి వారలను తరలివచ్చిన భక్తులు వరుస క్రమంలో స్వామివారలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం నుండి నందిచౌక్ కూడలి వరకు రథోత్సవం నిర్వహించగా దారిపొడవునా మహిళలు నీరాజనాలతో మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కుంకుమ, బుక్క గులాలు చల్లుతూ స్వామివారలకు మొక్కులుచెల్లించుకున్నారు. ఈ వేడుకను చూడడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్తంభంకాడి గణేష్, వొజ్జెల సౌజన్య, అవ్వ సుధాకర్‌ల పర్యవేక్షణలో అవసరమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

ప్రజాపక్షం/నిజాంసాగర్‌: మండలంలోని అచ్చంపేట్ జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్ళినప్పుడే ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందన్నారు. కష్టపడి చదివి తమ తల్లితండ్రులకు, పాఠశాలకు, గురువులకు, సమాజానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన కోరారు. ఇష్టమైన రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడే తమకు సంతోషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు కుషాల్, కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక కార్యకర్త కిషోర్, బాన్సువాడ పీఆర్‌టీయు అధ్యక్ష, కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు జోసెఫ్, సమత, ప్రవీణ్‌కుమార్, రమాదేవి, సంతోష్‌కుమార్, హిమబిందు, జావిద్, సంతోష్, సీఆర్‌పీ శ్రీధర్‌కుమార్, వరలక్ష్మి , విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ముట్టడి ఉద్రిక్తం

పోలీసులకు ఆశాలకు మధ్య తోపులాట
బలవంతంగా అరెస్టు చేసి తరలించిన పోలీసులు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కనీస వేతనం చెల్లించాలని కోరుతూ సిఐటియూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఉదయం 6 గంటలకే కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిలువరించినప్పటికీ వినకపోవడంతో బలవంతంగా అరెస్టు చేశారు. దీంతో పోలీసులకు ఆశా కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. అరెస్టు చేసిన కార్యకర్తలను పోలీసు ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గీట్ల ముకుందరెడ్డి, ఎడ్ల రమేష్‌లు మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుంచి ఆశా కార్యకర్తలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని వాపోయారు. అది గుర్తుపెట్టుకుని ఆశా కార్యకర్తలకు తగిన న్యాయం చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడి తిరగబడడానికి ఆశా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రంగవేని శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత, యూనియన్ నాయకులు లత, వెంకటలక్ష్మి, సత్యలక్ష్మి, స్వప్న, విజయలక్ష్మి, రజిత, రజియాబేగం, సరోజన, పద్మ, లక్ష్మి, శంకరమ్మ, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

## ఎస్‌సి వర్గీకరణ పట్ల హర్షం



ప్రజాపక్షం/పిట్లం : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక బిల్‌ని ఆమోదించడం జరిగిందని, ఇందుకు ఎంఆర్‌పిఎస్ బృందం, కార్యకర్తలు నాయకులు సంబరాలు జరుపుకోవాలని పిలుపునిచ్చింది. కామారెడ్డి జిల్లా, పెద్దకొడప్గల్ మండలంలోని వడ్లం, కాస్లాబాద్ గ్రామాలలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బుధవారం సంబరాలు జరిపారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి అనంతరం మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు సర్వగాల రవీంధర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. 30 యేండ్ల పోరాటానికి, ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల వలన నేడు ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొంటు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల అధ్యక్షుడు మహిపాల్, అంబయ్య, యాదవ్, మారుతి, చిన్న సాయిలు, రాజు, బాలు, కాస్లాబాద్, వడ్లం గ్రామపెద్దలు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.26 శాతం విద్యార్థులు హాజరు

**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్:**నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం సంవత్సరం పరీక్షకు 96.26 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (4984) మంది హాజరు కావాల్సి ఉండగా, (4798)మంది హాజరు కాగా,(186) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 96.2 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## యాదాద్రిలో 23న టిబిఎస్ఎస్ఎస్ ఎన్నికలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ బ్రాహ్మణ సహకార సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఈనెల 23 ఆదివారం నాడు రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణగిరి దేవాలయంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయ సారథి ప్రకటించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి పదవులకు జరిగే ఎన్నికల్లో సంఘం సభ్యులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలకు సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజ శేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## సీనియర్ అసిస్టెంట్ బదిలీ

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జి గిరిధర్ గా విధులు నిర్వహించిన భవాని ప్రసాద్ బుధవారం బదిలీపై పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండల తాసిల్దార్ కార్యాలయానికి గిర్దవార్‌గా వెళ్లారు. ముత్తారం మండలంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహించి బదిలీపై జూలపల్లి మండలానికి వెళ్తున్న భవాని ప్రసాద్‌ను ముత్తారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ముత్తారం మండలంలో పనిచేసిన సమయంలో తనకు సహకరించిన రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి, మండల ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ గా సందీప్ ముత్తారం మండలం తాసిల్దార్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా సందీప్ వచ్చారు.సందీప్ ప్రస్తుతం కమాన్ పూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే అతడు బదిలీపై ముత్తారం మండలానికి వచ్చారు.

## రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ పాదయాత్ర



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**కాళేశ్వరం 9వ ప్యాకేజీ పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలని రైతుల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దిమల్ల రాయిని చెరువు నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైతులతో కలిసి తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మల్కపేట డ్యామ్ నుండి అల్మాస్‌పూర్ పంప్‌హౌస్ ద్వారా మద్దిమల్ల రాయిని చెరువుకి నీరు ఎత్తిపోయడం, తద్వారా వీర్నపల్లి వెంకటరాయిని చెరువు, కంచర్ల పోతరాయిని చెరువు, రంగంపేట మార్గండి చెరువులకి , అలాగే నిమ్మపల్లి పంప్‌హౌస్ ద్వారా వన్‌పల్లి హన్మాయి చెరువు, గర్జనపల్లి చెరువు, అడవి పదిర ధర్మారం చెరువుకి పైప్‌లైన్ ద్వారా సాగు నీరు అందించడం కోసం గత ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేయడం జరింగదని తెలిపారు. పైప్‌లైన్ పనులు జరుగుతున్న సమయంలో ఫారెస్ట్ మూలంగా సుమారు ఒక కిలోమీటరు మేర అల్మాస్‌పూర్ కంచర్ల మధ్యలో పనులు నిలిచిపోవడం జరిగిందని, అట్టి పనులు పూర్తిచేసి నిమ్మపల్లి వన్‌పల్లి హన్మాయి చెరువు పైప్‌లైన్ పనులు మొదలుపెట్టి రైతులకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి తో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ కాంగ్రెస్ ధ్యేయం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ చేపట్టారు.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపట్టి బిసిలకు రిజర్వేషన్ పెంచి న్యాయం చేశారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా దశాబ్దాల కాలంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడ దృష్టి సారించి అసెంబ్లీలో తీర్మానించిన బిల్లులను పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, దాసరి ఉమా, దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ తీర్మానాలపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బరపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున సంబరాలను బుధవారం నిర్వహించారు. టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని నిన్న అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమన్నారు. సీఎం, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, మీడియా కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మంతెన మహేందర్, సూరి నాయక్, నాయకులు శ్యామ్, కనకయ్య, గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఎదులాపురం వెంకటేష్, కొక్కెర రమేష్, గజ్జల నాగరాజు, రాజ్ కుమార్, దారవేణి సాయి, అప్పల రాజేందర్, కాంపెల్లి సంతోష్, గంటసాల బుజ్జి బాబు, ఊపులేటి శ్రీను, ఉప్పులేటి రవి ఎలిగేటి లింగయ్య, జూల లింగయ్య, నాగరాజు, దస్తగిరి, జలీల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానాలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తూ టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజల గుండెల్లో చెరుగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన సభ్యులకు, పార్టీ నాయకత్వానికి బీసీ వర్గాల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి, రామారావు పల్లి గ్రామ అధ్యక్షులు మంచినీళ్ల భాస్కర్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసుదేవరావు, నాయకులు పర్సవేణి శ్రీనివాస్, ఎలకలపల్లి గేట్ అధ్యక్షులు మానాల ప్రభాకర్, గుంటూరు పల్లి గ్రామ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, శ్రీపతి సురేష్, రామారావు పల్లి గ్రామ అధ్యక్షుడు మంచినీళ్ల భాస్కర్, పాలకుర్తి గ్రామ అధ్యక్షుడు మెరుగు అశోక్, పుట్నూరు గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్, గుండ సందీప్, మల్లెత్తుల కోటేష్, కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు , సత్యనారాయణ, రమేష్, మంచినీళ్ల అనిల్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి/మల్యాల :** పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అంజిరెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు. అనంతరం అంజన్న ను దర్శించుకోగా అంజిరెడ్డి గోత్ర నామధులతో పూజారులుఅర్చనలు చేసి ఆశీర్వధించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, భావన ఋషి , మ్యన మహేష్ బాబు, బండారి మల్లికార్జున్,మల్యాల మండలం సీనియర్ నేత బొట్ల ప్రసాద్, మల్లేష్ యాదవ్, బింగి వేణు , బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జగిత్యాల లో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం నిర్వహించారు.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, అది శ్రీనివాస్ కు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు గుండా మధు,లైశెట్టి విజయ్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు,ఊత్తురి గంగాధర్, కొండ్ర జగన్, స్వామిరెడ్డి,ధ్యావార శ్రీనివాస్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని సింగారం గ్రామం అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నారయణపూర్‌కు చెందిన బాలసంతుల దేవరాజు అక్రమ పీడిఎస్ రైస్ తరలిస్తున్నాడు.ఎల్లారెడ్డిపేట సమాచారం మేరకు పదిక్వింటాళ్ళ విలువగల పీడిఎస్ రైస్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.లబ్దిదారుల వద్ద కొనుగోలు చేసి లింగన్నపేటలో ఉన్న రైస్‌మిల్ యజమానికి చేరవేస్తున్నట్లు మీడియా ప్రకటనలో తెలిపారు.వెంటనే ఆటోలో తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతరం దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు అన్నారు.

## చేపలవేటకు వెళ్ళి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని నారయణపూర్‌కు చెందిన కమటం ఉదయ్ చేపల వేటకు వెళ్ళి మృతిచెందారు.బుధవారం గ్రామశివారు మానేరువాగు వద్ద నీటిలో మునిగిన వ్యక్తి మృతి చెందాడు.ఈత రాకపోవడంతో అదుపు తప్ప నీటిలో మునిగాడని అతడిభార్య పిర్యాదు మేరకు కమటం సరళ పిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు కట్టారు.స్థానికులు పోలీసులు తెలిపిన సమాచారం సోమవారం నుండి కనబడటం లేదని పిర్యాదులో సరళ పేర్కొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గల 8వ వార్డులో బుధవారం రూ.5లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే బొమ్మనపల్లి గ్రామానికి దాదాపు రూ.50 లక్షలకు పైగా సిసి రోడ్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులుంటే వెంటనే సంబంధిత అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు తెలియజేయాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, పంచాయతీ రాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ మామిడి కోమల చంద్రమౌళి, పొదుపు సంఘం అధ్యక్షుడు మడమడకల రాజిరెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులున్నారు.

## చికెన్ సెంటర్‌లో కోళ్ల చోరీ



**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని ఓ చికెన్ సెంటర్‌లో కోళ్ల చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుని కథనం మేరకు కన్నాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్ కొన్నేళ్లుగా చికెన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కోళ్ల జాలి తాళం పగలగొట్టి 25 బాయిలర్ కోళ్లు, 15 జుట్టు కోళ్లు ఎత్తుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున చికెన్ సెంటర్ వద్ద చూసేసరికి తలలు పగిలి ఉండడంతో కోళ్లు చోరీకి గురయ్యాయని గమనించి కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిఇఒ రాము



**ప్రజాపక్షం/గొల్లపల్లి :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున దేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు పొందాలని కోరారు .విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని జిల్లా విద్యాధికారి రాము విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు .పదవ తరగతి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,మండల విద్యాధికారి బూస జమునా దేవి ,సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ ,కొక్కుల రాజేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవీ?

### అంబేద్కర్ అభయహస్తం అటకెక్కినట్టేనా?

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులే జరగలేదని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ దుయ్యబట్టారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 40,231 (61,80 శాతం) కోట్ల రూపాయలతో ఎస్సీ ఎస్ డి ఎఫ్ క్రింద కేటాయించారని పేర్కొన్నారు. కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న ప్రభుత్వ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని సురేష్ డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని హుస్నాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విధ్యార్థులకు బుధవారం పిఆర్‌పి న్యూస్ యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో 30 మంది విధ్యార్థులకు పరీక్షా సామాగ్రిని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పావని, తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్, పిఆర్‌పి న్యూస్ ఛానల్ సీఈవో పత్తెరం రమేష్, మనం రిపోర్టర్ శేషం నరసింహాచార్యులు, సూర్య రిపోర్టర్ జేరుపోతుల సదానందం, తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఎనగందుల అశోక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన ఎపిఎం త్రివేణి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి మండల సమైక్య కార్యాలయంలో బుధవారం మానవ అభివృద్ధి విభాగంలో భాగంగా మానవ అక్రమ రవాణా ,లైంగిక వ్యాపారం ,సైబర్ ఆధారిత ,అక్రమ రవాణా అంశాల పైన గ్రామ సంఘాల ఓబి లకు ,గ్రామ సంఘాల వివోఏ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ,శ్రీ సాయి మండల సమైక్య ఏపిఎం త్రివేణి ,సీసీలు గంగాధర్ ,మహేష్ ,మల్లేశం ,శ్రీనివాస్ గ్రామ సంఘాల ఓబి లకు ,వివో ఏ లకు మానవ అక్రమ రవాణా అంశాల పైన శిక్షణ ఇచ్చారు .ఈ సందర్భంగా ఏపిఎం వేణి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి మానవ అక్రమ రవాణా ఎలా చేస్తారు .అక్రమ రవాణాలలో ఎవరిని టార్గెట్ చేస్తారు .ఏ విధంగా మాయ మాటలతో తప్పుదోవ పట్టిస్తారు .ఎటువంటి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్తారు .మంచి ఉపాధి కల్పిస్తామని ఇలా నమ్మిస్తారు .తిరిగి అక్రమ మానవ రవాణా చేయడంలో ఎవరెవరు కీలక పాత్ర ర వహిస్తారు .ఎవరు మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు .తదితర అంశాల పైన వివరించారు .తదుపరి సీసీలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ ఆధారిత నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని మహిళలు ముందు జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా మీకు డబ్బులు వచ్చినాయి మీ ఓటీపీ నంబర్ చెప్పండి మీకు డబ్బులు వేస్తాము అని ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఈ పరిస్థితిలో వాళ్లకు మన ఓటీపి గాని మన సమాచారం ఏమి కూడా ఇవ్వకూడదని అన్నారు .ప్రతి మహిళ మానవ అక్రమ రవాణా వ్యాపారం చేసే వాళ్లకు శిక్షలు ఏ విధంగా ఉంటాయి . వాటికి సంబంధించిన సెక్షన్లు శిక్షలు జరిమానాల గురించి వివరించారు .పిల్లలకు మహిళలకు సైబర్ నేర అదారిత నేరాలు జరిగినప్పుడు వెంటనే మహిళలు వివో ఏలు స్పందించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు .మహిళలకు అన్యాయం జరిగితే 100, 108,ఆడపిల్లలకు అన్యాయం జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 , సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని ఫోన్ చేస్తే పోలీసులు వెంటనే వారిని రక్షించే అవకాశం ఉంటుందని అన్నారు .మానవ అక్రమ రవాణా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అత్యాచారాలు లైంగిక వ్యభిచారాలు పైన తల్లిదండ్రులు తమ పిల్లలకు ముందు జాగ్రత్తగా తెలియజేయాలని మానవ అక్రమ రవాణాకు ఎలా పాల్పడుతున్నారు ఎలా మోసం చేస్తున్నారు మోసపోకుండా ఉండాలంటే మనం ఎటువంటి జాగ్రత్తలు పాటించాలని అలా ఎవరైనా అక్రమ అరవా నాకు అలా ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారి నుంచి మనం ఎలా రక్షణ పొందాలి ఎవరిని సంప్రదించాలి తదితర అంశాల పైన తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు .గ్రామ సంఘం అధ్యక్షురాలు ,గ్రామ సంఘం వివోఏ లు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆదారిత నేరాలు జరగకుండా మీ మీ గ్రామంలో ఉన్న మహిళ సంఘ సభ్యులకు ఆడపిల్లలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు .ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఈ అక్రమ రవాణా నివారించడం కోసం సమిష్టిగా గ్రామస్తుల సహకారంతో పూర్తిస్థాయిలో నివారించాలని అన్నారు .ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమైక్య ఏపిఎం త్రివేణి ,సీసీలు గ్రామ సంఘాల ఓబీలు గ్రామ సంఘాల వివోఏలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన నాయకులు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :**పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించి మొదటిసారి జిల్లాలో దైవదర్శనాలకు వచ్చిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించిన తర్వాత ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడానికి కుటుంబ సమేతంగా బుధవారం జగిత్యాలకు వచ్చిన అంజిరెడ్డిని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, తపస్ తదితర సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు అశోక్ రావు, సంపూర్ణ చారి, నాయకులు నరేందర్ రావు, కొలిచాల రవీందర్, మహిపాల్ రెడ్డి, లక్ష్మణరావు, మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు తదితరులు ఉన్నారు.

## వైభవంగా లక్ష్మీ వేంకటేశ్వర కళ్యాణోత్సవం

**ప్రజాపక్షం/మల్లాపూర్:**మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవంలో భాగంగా లక్ష్మి వెంకటేశుని కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు స్వామివార్ల ఉత్సవ మూర్తులను పల్లకీ సేవలో స్థానిక హనుమాన్ ఆలయం నుండి ఊరేగింపు నిర్వహించి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేదికలో వేద పండితులు వెంకటరవ మాధవాచార్యులు కరములచే వేద మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించి కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. కాగా ఈవేడుకల్లో టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు, స్థానిక ఎమ్మార్వో వీర్ సింగ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాల్గొన్న వారిలో ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న యాదవ్, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారాం, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కమిటీ సభ్యులు క్యాషియర్ తిరుపతి, ముష్కేరి రమేష్, డాక్టర్ స్వామి, శ్రీధర్, లక్ష్మణ్, రాజం భక్తులు తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం కొరకై దరఖాస్తు

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాస్ పథఖాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లాల అఖిల్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కార్పోరేషన్ల ద్వారా రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం హర్షనీయమన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల వరకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ పథకం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## కరీంనగర్ జైలును సందర్శించిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపిఎస్ బుధవారం కరీంనగర్ జైలును సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలులో ఉన్న పరిశ్రమలను, అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్, అగరుబత్తీల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయబడిన వంటశాల, క్యాంటీన్, ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు ఉండే బ్యారక్ గదులు, ఆసుపత్రి, మహిళా జైలులను సందర్శించారు. ఈ సంధర్భంగా ఖైదీలతో వారు మాట్లాడారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సిసి కెమెరాల ఏర్పాటు పనితీరును గూర్చి ఆరా తీశారు. జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు, పెట్రోల్ బంక్ ద్వారా ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జైలు సూపరిండెంట్ జి.విజయ డేనీ, జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి.రమేస్, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస్ రెడ్డి, సుదాకర్ రెడ్డి, రమేష్, అజయ్ చారి తదితరులున్నారు.

## సిపిని కలిసిన ఇన్‌చార్జి కమిషనర్



**ప్రజాపక్షం/గోదావరిఖని:**రామగుండం నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను పెద్దపల్లి జిల్లా అదనపు పాల నాధికారి(స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ ఇన్ ఛార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ బుధవారం కలిశారు. సిపి కార్యాలయ ంలో పూలమొక్క అందజేసి సిపికి స్వాగత ం పలికారు. సిపిని మర్యాదపూర్వకంగా క లిసినట్లు నగరపాలక పరిపాలన పనుల్లో పో లీసు సహకారం అందించాలని కోరినట్లు ఆ మె తెలిపారు.

## ఎన్‌టిపిసిలో గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం మండలం ఎన్‌టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం కారులో అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎన్‌టిపిసి ఎస్.ఐ. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎన్‌టిపిసి లేబర్ గేటు వద్ద వాహనాల తనిఖీలో భాగంగా కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకొని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## ప్రమాదకర మ్యాన్‌హోల్స్‌ను సరిచేయాలి

ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక పరిధిలోని డివిజన్లలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్స్‌ను వెంటనే సరిచేయాలని ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని 11, 33వ డివిజన్లలో ఆమె పర్యటించారు. మురుగు కాలువ వ్యవస్థను పరిశీలించారు. రహదారులపై గతంలో నిర్మించిన మ్యాన్‌హోల్స్ కుంగడంతో పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని సరిచేయాలన్నా రు. గోదావరిఖనిలోని ప్రశాంత్‌నగర్‌లో మ ల్కాపూర్ చెరువును పరిశీలించారు. చెరువు కు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొ లగించాలన్నారు. చెరువు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈనెలాఖరులోగా అందరూ ఆస్తి పన్నులు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్, ఇఇలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక 33వ డివిజన్‌లో టియుఎఫ్‌ఐడిసి నిధులు రూ.60 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నగరశాఖ అధ్యక్షుడు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు దీటి బాలరాజులు బుధవారం ప్రారంభించారు. రోడ్డు పనుల ప్రారంభం పట్ల తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల కాలనీవాసులకు ఇబ్బందులు దూరం కానున్నాయన్నారు.

## కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలి: చాడ వెంకటరెడ్డి




**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో గత 17 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక దీక్షకు మద్దతుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సాగు నీరు లేక పంటలు ఎండుతున్నాయని, ప్రభుత్వం తక్షణమే కాలువ నిర్మాణం పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. మూడు కిలోమీటర్ల కాలువకు మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ధర్నా చేస్తున్న రైతులకు ఎటువంటి సొంత లాభాలు లేవని, సమాజం కోసం పాటుపడుతున్నారని అన్నారు. ఇందులో జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిన అశోక్, మంద సుదర్శన్, తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి , రైతులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో నీరు ఉన్నా ప్రయోజనం సున్నా

* కుడి ఎడమ కాలువలను వెంటనే పూర్తి చేయాలి.
* బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ



**ప్రజాపక్షం /కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ నిర్మించినప్పటికి అందులో నీరు ఉన్న రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. ఈ విషయం పై మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు టిఎంసిల నీరు నిల్వ ఉండేటట్లు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టిందని కానీ వాటికి సంబంధించినన కుడి ఎడమ కాలువలు నిర్మాణం పూర్తి కానందున మండల రైతులకు ఎలాంటి ఉపయోగకరంగా ఉండటం లేదని రైతుల పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని గ్రామాలలో మంచినీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలువలను పూర్తి చేసి మండలంలో ఉన్న చెరువులను నింపి రైతులకు నీరు అందించాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి జింక వెంకటి, గొట్టె రామచంద్రం, చింతల పరశురాం, చర్లపల్లి వామన్, కోశాధికారి వెంకటేషం, బొల్లారం తిరుపతి, బిజెవైఎం అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ అమలుపట్ల కాంగ్రెస్ నాయకుల బైక్‌ర్యాలీ



**ప్రజాపక్షం / రుద్రంగి:** అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లు 42శాతానికి పెంచడం అలాగే ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల పెంపు ఎస్సీ వర్గీకరణ అమలు వంటి అంశాలు చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టాలని అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలో కుల గణన జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్, చేవేల్ల డిక్లరేషన్లను ప్రకటించి ఇప్పుడు ఆమోదం తెలిపిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా చేసుకున్న రెండు తీర్మాణాలు సామాజిక విప్లవానికి పునాదులు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడినప్పుడు ఎంత సంతోషపడ్డామో ఇప్పుడు అంత సంతోషంగా ఉన్నామని అన్నారు. బిసి రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే మంత్రి వర్గానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు తర్రె మనోహర్, బిసి సెల్ అధ్యక్షుడు గండి నారాయణ, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, అంబటి శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్స్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**షహీద్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న మెగా రక్తదాన శిబిరం యొక్క పోస్టర్ ని వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ ,అడ్మినిస్ట్రేషన్ అఫిసర్ అపర్ణ, ఆఫీస్ సుపెరిండెంట్ శ్రీనివాస్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదాతలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జాన్ సుజై , రవీందర్, సత్యనారాయణ , రంగారావు , సంపత్‌ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, మునిగాల రాంప్రసాద్,కోలా రాజేష్,మండల భూపాల్,అల్లాడి సాయిరామ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్, మంత్రి పొన్నం చిత్రపటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్‌సివర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిన సంధర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది శివ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ,చేవెళ్ల డిక్లరేషన్లను ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఆమోదం తెలిపిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గైకోటి రాజు, తోడేటి మధు, కార్యదర్శి గుండారపు సాయి, యువ నాయకులు కారింగుల రాజేందర్‌తో పాటు తదితరులున్నారు.

## శ్రీరాముని కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం లోని శ్రీరాముని కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లను రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ జి, తహసీల్దార్ రాణి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్, జమ్మికుంట రూరల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కిషోర్, సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్‌లు పరిశీలించారు. ఈ సంధర్భంగా దేవస్థానం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

## 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవగాహన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని రమేష్‌నగర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆటపాట ప్రదర్శనల ద్వారా బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, డిప్యూటి కమిషనర్ వెంకటస్వామి, పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారులు కుమారస్వామి, ముదం తిరుపతి, పర్యావరణ విభాగం ఆపరేటర్ శ్రీకాంత్‌ల అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త సేకరణ, ప్రజా ఆరోగ్యం, ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో చేకూరే నష్టాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దయా నర్సింగ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కొండ్ర వెంకన్నగౌడ్, సానగొండ రవీందర్, దీకొండ శ్రవణ్‌కుమార్, మంథని స్పందనలు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ ముత్తారం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం :** డిటిఎఫ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా డెమొక్రటిక్ లక్ష్మ ణ్ ఎన్నికయ్యారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల టీచర్స్ ఫెడరేషన్ ఎన్నిక నిర్వహించగా ముత్తారం మండల శాఖ నూతన అధ్యక్షులుగా కేషనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లక్ష్మ ణ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పోతారం పాఠశాలకు చెందిన సిహెచ్ రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కే. ప్రవీణ్,వీణ,రాజేశ్వరి తో పాటుజిల్లా కౌన్సిలర్ లు గా మల్లయ్య,ప్రసుమతి,మమత కార్యదర్శులుగా లక్ష్మ ణ్,విద్యాసాగర్, రమేష్ రెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ గా మమత ఎన్నికయ్యారు.డిటిఎఫ్ సంఘం వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యత అనే నినాదంతో పనిచేస్తూ విద్యా రంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మా వంతు కృషి చేస్తామని మండల విద్యాధికారి హరి ప్రసాద్ కి కమిటీ నివేదిక అందజేశారు.

## రామగుండం లయన్స్ క్లబ్‌కు కొత్త కార్యవర్గం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం లయన్స్ క్లబ్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా వడ్లకొండ ఎల్లప్ప, కార్యదర్శిగా ముడతనపెల్లి సారయ్య, కోశాధికారిగా ఎం.రాజేందర్ కుమార్‌లను ఎన్నుకున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు , ముద్దసాని ప్రమోద్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు.

# చెన్నూరులో ప్రభుత్వ స్థలానికి అక్రమ పట్టాలు

ఆలస్యంగా వెలుగు చూసిన
గత రెవెన్యూ అధికారి పనితనం
కాసుల కోసం ప్రభుత్వ స్థలానికి
పట్టాల మంజూరు

అధికార యంత్రాంగంపై స్థానికుల విమర్శలు



**ప్రజాపక్షం/చెన్నూరు :** కాసుల కోసం కక్కుర్తిపడిన అధికారులు కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారనే ఆరోపణలు చెన్నూరులో వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో ఏడాదిన్నర క్రితం విధులు నిర్వహించి బదిలీ అయిన ఓ కీలక అధికారి, ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెండు సంవత్సరాల క్రితం అధికార పార్టీకి చెందిన ఓ నేత కుటుంబ సభ్యుల పేరున మార్చిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

### రెవెన్యూ అధికారులు అక్రమ పట్టాల మంజూరు

స్థానికుల వివరాల ప్రకారం, చెన్నూరు మండలం కత్తరశాల శివారు, సర్వే నం. 292లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిలో, 30 ఏళ్ల క్రితం అంగరాజ్‌పల్లి గ్రామస్తులు జీవనాధారంగా రాళ్ల తవ్వకాలు నిర్వహించేందుకు అనుమతి పొందారు. దాదాపు 20 సంవత్సరాలు తవ్వకాలు నిర్వహించిన అనంతరం, కొన్ని సంవత్సరాల క్రితం తవ్వకాలు నిలిపివేశారు. ఖాళీ భూమిపై కత్తరశాల గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నేత కన్నేసి, రెవెన్యూ అధికారులకు మామూళ్లు అందించి 292/1, 292/2 సర్వే నెంబర్లపై తన భార్య పేరున నాలుగు ఎకరాలు, 292/3 సర్వే నెంబర్‌లో తన తమ్ముడి భార్య పేరున రెండు ఎకరాల లావుని పట్టాలు పొందినట్లు సమాచారం.

### అధికారుల పై విమర్శలు – ప్రభుత్వ భూమి కోసం రాజకీయ ఒత్తిళ్లు

ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2023 జులైలో బదిలీ అయిన ఓ రెవెన్యూ అధికారి, తన బదిలీకి ముందు అక్రమ ఫైళ్లను ఆమోదించి భారీగా లంచాలు తీసుకున్నట్లు స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మరో కీలక రెవెన్యూ అధికారి కూడా ఇదే దారిలో నడుస్తూ, చెన్నూరు శివారు, సర్వే నం. 863, అస్నాద్, సోమన్‌పల్లి గ్రామాల్లో వివాదాస్పద భూముల పట్టాలు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ కార్యాలయంలో గత రెండేళ్లుగా అనేక అక్ర మాలు వెలుగు చూస్తున్నప్పటికీ, జిల్లా స్థా యి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అక్రమంగా మంజూరు చేసిన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీనం చేసు కొని, లబ్ధిదారులకు అందించాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పేదలకు భూములు ఇవ్వాలి..**
**అంగరాజ్‌పల్లి గ్రామస్తురాలు కరీమా**

కత్తరశాల గ్రామ శివారు, సర్వే నం. 292లోని స్థలం నిజంగా పేదలకు చెందాల్సింది. కానీ కొందరు అధికార బలంతో అప్పనంగా స్వాధీనం చేసుకున్నారు. ముప్పై ఏళ్ల క్రితం గ్రామస్తులమంతా రాళ్లు కొట్టి జీవనం సాగించేవాళ్లం. కానీ ఇప్పుడు అధికారికంగా తమకే వస్తుందని ఆశించిన భూమిని అక్రమంగా మార్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు విచారణ చేపట్టి ఈ అక్రమ పట్టాలను రద్దు చేసి, భూమిని పేదలకు అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

### విచారణ జరిపి, అక్రమ పట్టాలు రద్దు చేస్తాం.. తహసీల్దార్ మల్లిఖార్జున్

కత్తరశాలలో ప్రభుత్వ స్థలం అక్రమంగా మంజూరు చేసినట్టు నాకు ఇప్పటివరకు సమాచారం లేదు. గత తహసీల్దార్ హయాంలో ఈ స్థలానికి పట్టాలు మంజూరయ్యాయి. దీనిపై పూర్తి విచారణ చేపట్టి, అక్రమంగా మంజూరైనట్లు తేలితే ఆ పట్టాలను రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ తెలిపారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని ఈస్‌గాం ఎస్‌ఐ మహేందర్ అన్నారు. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నారంలో గల టిటిడబ్ల్యూయుఆర్‌జెసి పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల, క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు సంపత్, భార్గవి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంక్లైన్‌లో చరిత్రాత్మక ఘనత

### ఒకే రోజు 646 టన్నుల బొగ్గు ఉత్పత్తి



**ప్రజాపక్షం / కాసిపేట్ :** మందమర్రి ఏరియాలోని కాసిపేట్ 2 ఇంక్లైన్ బొగ్గు గని తన చరిత్రలో మరో ఘన విజయాన్ని నమోదు చేసింది. 18వ తేదీన, సంస్థ సిబ్బంది ఒక్క రోజులోనే 646 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి కొత్త మైలురాయిని అధిగమించారు. ఈ అపూర్వ విజయాన్ని గుర్తించిన మేనేజర్ లక్ష్మీ నా రాయణ, సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. అధికారులు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయాన్ని ప్రేర ణగా తీసుకుని ఉత్పత్తిని మరింత పెంచి, కొత్త రికార్డులు నెలకొల్పేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు.

## సింగరేణి పాఠశాల 50వ బ్యాచ్‌కు ఘన వీడ్కోలు



**ప్రజాపక్షం/మందమర్రి :** స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పదవ తరగతి విద్యా ర్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల గొప్ప విద్యా వారసత్వాన్ని కలిగిన ఈ పాఠశాలలో విద్యార్థులు 50వ బ్యాచ్‌గా చదువును పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కన్న తల్లిదండ్రులను, గురువులను, విద్యను అందించిన పాఠశా లను ఎప్పటికీ మర్చిపోవద్దని సూచించారు. తిరుమల సేవా సమితి సహకారంతో పాఠశాల కరస్పాం డెంట్ శ్యాంసుందర్ విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఉపకరణాలను అందించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో గ్రంథాలయం

ప్రజల ప్రశంసలు పొందుతున్న
ఎస్‌ఐ శ్రీకాంత్

**ప్రజాపక్షం/తిర్యాని :** తిర్యాని మండలంలోని యువతకు ఉన్నత విద్యలో సహాయపడేలా పోలీసుల ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. స్థానిక ఎస్‌ఐ శ్రీకాంత్ నిరుపయోగంగా ఉన్న పాత పోలీస్‌స్టేషన్ భవనాన్ని గ్రంథాలయంగా మార్చాలని సంకల్పించి, స్వయంగా శుభ్రపరిచే పనులు చేపట్టారు. జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, ఎఎస్‌పి చిత్తరంజన్ అనుమతితో ఈ భవనానికి మరమ్మతులు చేపట్టేందుకు శ్రీకాంత్ స్వయంగా తన ఖర్చుతో పనులను ప్రారంభించారు. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని నమ్మే ఎస్‌ఐ శ్రీకాంత్ తన బాధ్యతలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో త్వరలోనే ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించ నున్నట్లు వెల్లడించారు. ఎస్‌ఐ శ్రీకాంత్ ఈ కృషికి మండల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుల చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు.

## బిసి,ఎస్‌సి వర్గీకరణ హర్షణీయం



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బుధవారం సిర్పూర్ అసెంబ్లీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు 90 ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయని బిసి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సి. దేవయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రభుత్వం చేప డుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

## వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయం



ప్రజాపక్షం / కేరమేరి : కేరమేరి మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆత్రం కూసుంబ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ హైమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆత్రం కూసుంబ్ రావు, మునీర్ హైమ్మద్ మాట్లాడుతూ దాదాపు 90 ఏళ్లుగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని బిసి వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా 42 శాతం ఉన్న బిసిలకు వర్గీకరణ చేసి, రిజర్వేషన్ కల్పించడం బిసి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా అమలు చేయని ఎస్సీ వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కొట్రంగే తిరుపతి, బాపూరావు, నగేష్, వెంకటస్వామి, సుదర్శన్, తిరుపతి, జల్పత్, లింబరావు, జగనాథ్, గిడ్డప్ప, ఎల్లప్ప, బాపూరావు, కుద్భోద్దిన్, ననేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య పాల్గొన్నారు. జనహిత సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమా జానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెల్లీ రాజలింగు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/జైనూర్:** జైనూర్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కల చిత్రపటాలకు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇం చార్జ్ సుగుణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుగుణ మా ట్లాడుతూ ఏ రాష్ట్రం చేయని ఎస్‌సి వర్గీకరణను మొట్టమొదటిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహ్మద్, మాజీ వైస్ ఎంపిపిలు చిర్లే లక్ష్మణ్, షేక్ రషీద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, సీనియర్ నాయకుడు మెస్రం అంబాజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం /పెంచికల్ పెట్ :** పెంచికల్ పెట్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని హరియాణా రాష్ట్రంతో జత చేయడం జరిగిందని, మన విద్యార్థులకు హరియాణా భాష, సంస్కృతి, ఆహార నియమాలు, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాల గురించి అవగాహన కల్పించడం ద్వారా జాతీయ సమైక్యతను పెంపొందించుకోవచ్చన్నారు. దేశ సమగ్రత కోసం ఇలాంటి భాషా పరిజ్ఞానం అవసరమని, ఇది భిన్నత్వంలో ఐక్యతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాభవాని, లక్ష్మి, ఈశ్వర్ రావు,సంతోష్, ధనరాజ్, భారతి, ఆత్మరాం, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

# సేఫ్టీని గాలికి వదిలిన స్టోర్స్ యాజమాన్యం



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని స్టోర్స్ యాజమాన్యం భద్రతా ప్రమాణాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియుసి) నాయకులు ఆరోపించారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో స్టోర్స్‌ను సందర్శించిన వారు అక్కడి అసౌకర్యాలను తీవ్రంగా విమర్శించారు. డిప్యూటి ప్రధాన కార్యదర్శి ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా మాట్లాడుతూ స్టోర్స్‌లోని షెడ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్ అస్తవ్యస్తంగా ఉందని, షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. స్టోర్స్ యాజమాన్యం పైపై మెరుగులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోందని, అసలు సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏరియా స్టోర్స్‌లో అర్హత గల సూపర్వైజర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో మందమర్రి ఏరియా స్టోర్స్‌లో టెండల్ సూపర్వైజర్ లేకపోవడం వల్ల ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయినప్పటికీ ఇప్పటికీ టెండల్ సూపర్వైజర్ నియామకం చేయలేదని ఆరోపించారు. శ్రీరాంపూర్ స్టోర్స్‌లో ప్రతిరోజూ వందల టన్నుల మెటీరియల్ (గడ్డార్స్, చానల్స్, ఐరన్ షీట్స్, ఎలక్ట్రికల్ స్విచ్లు, పంపులు, హోలర్లు) అన్లోడ్ చేయాల్సి ఉంటుందని, ఇప్పటికైనా టెండల్, టెండల్ సూపర్వైజర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. స్టోర్స్‌లోకి వచ్చే మెటీరియల్ నాణ్యత ప్రమాణాలను తూతూ మంత్రంగా పరిశీలించి అనుమతులు ఇస్తున్నారని, దీని వల్ల యాజమాన్యానికి కోట్ల రూపాయల నష్టం వాటిల్లే అవకాశముందని పేర్కొన్నారు. మెటీరియల్ నిల్వ చేసే షెడ్లలో ఫ్యాన్స్, లైటింగ్, ఉద్యోగులకు కుర్చీలు, సరైన మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా లేవని విమర్శించారు. శ్రీరాంపూర్ ఏరియాలో 7 భూగర్భ, 2 ఓపెన్ కాస్ట్ గనులు, వివిధ డిపార్ట్మెంట్లు ఉన్నప్పటికీ కార్పొరేట్ నుంచి రావాల్సిన మెటీరియల్ సరిపడా అందడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా చాలాన్ బుక్స్, షార్ట్ ఫైర్ బుక్స్, సర్దార్, ఓవర్ మెన్ బుక్స్ అవసరమైన వాటి కంటే 10 శాతం మాత్రమే వస్తున్నాయని తెలిపారు. మెటీరియల్ తరలింపు కోసం ఉపయోగించే చాలాన్ బుక్స్ లేకపోవడంతో వాటి జిరాక్స్ తీసి వాడుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యలపై చర్చించేందుకు గత రెండు నెలలుగా వర్క్స్ కమిటీ సమావేశాలను గుర్తింపు సంఘంతో నిర్వహించడం లేదని, అలాగే సేఫ్టీ కమిటీ మీటింగ్ కూడా ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు. సంబంధిత సమస్యలను పై అధికారుల దృష్టికి, మైనింగ్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు కుమారస్వామి, ఎడ్ల సమ్మయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అప్రోజ్ ఖాన్, నాయకులు రాజ్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.


## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజనోత్సవాలు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్:కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం యువజనోత్సవాలు (2024–25) ఘనంగా నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాగజ్‌నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని, దేశ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువత ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం డైరెక్టర్ సుశీల్ మాట్లాడుతూ యువజనోత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. లక్ష్మీ నరసింహం, ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కనకయ్య, అధ్యాపకులు డి. జనార్ధన్, ఎం. రాజేశ్వర్, ఇ. శారద, టి. దత్తాత్రేయ, ఎస్. వెంకటేశ్వర్లు, డా. వి. దేవేందర్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. సురేష్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో అమలుకు కార్యాచరణ

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్** : వచ్చే ఆర్థిక సంవత్సరంలో భేటీ బచావో భేటీ పడావో అమలుపై కార్యచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో భేటీ బచావో బేటి పడావో అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో బాలసభలు నిర్వహించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలలో బాలికల విద్య ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రక్తహీనత, పోషకాహార లోపాలు గల బాలికలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థినులకు చదువులో రాణించే విధంగా కార్యక్రమాలు నిర్వహించి, మానసిక నిపుణులతో భవిష్యత్తుపై కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్ పై వివరించాలని తెలిపారు. లైంగిక దాడులు జరగకుండా ఆత్మ రక్షణ కొరకు కరాటే శిక్షణ నేర్పించాలని, బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు జరగకుండా నిరోధించేందుకు బాలికల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, సిడిపిఒ రేణుక, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త శారద, సభ్యులు మమత, రాణి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే**



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్** : దివ్యాంగ విద్యార్థులు ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అలింకో స్వచ్ఛంద సంస్థ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు కొరకు సర్వే నిర్వహించడం జరిగిందని, ఈ సర్వేలో 136 మంది విద్యార్థులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రా లు ఇతర ఉపకరణాలను అందించేందుకు అలింకో సంస్థ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అంగవైకల్యం కలిగిన వారు తమ పనులను తామే స్వయంగా చేసుకోవడానికి ఈ సహాయ ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. సమాజంలో దివ్యాంగుల పట్ల చిన్నచూపు లేకుండా వారిని గౌరవించాలని, మనతో సమానంగా ఆదరించాలని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, ఇతర సహాయ ఉపకరణాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అలింకో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గౌరవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/నెన్నెల:** నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన మగ్గిడి రాజ్‌కుమార్ (32) కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం రాజ్ కుమార్ తండ్రి మగ్గిడి బాలక్క నెన్నెల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం 2018లో రాజ్ కుమార్‌కు లావణ్యతో వివాహం జరిగిందని, వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహం అయినప్పటి నుంచి రాజ్ కుమార్ మద్యం అలవాటు పెంచుకొని నిత్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో తరచుగా గొడవ పడేవాడని, గొడవల కారణంగా లావణ్య తరచూ తల్లిగారి ఇంటికి వెళ్లిపోతుండేదని తెలిపారు. కొంతకాలం తరువాత రాజ్ కుమార్ మంచిగా ఉంటానని చెప్పి ఆమెను తిరిగి ఇంటికి తీసుకువచ్చేవాడని, తాజాగా మార్చి 14న రాజ్ కుమార్ మద్యం మత్తులో భార్యతో మరోసారి ఘర్షణ పడటంతో లావణ్య తిరిగి తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయిందని, అప్పటి నుంచి రాజ్ కుమార్ మరింతగా మద్యం సేవించడం ప్రారంభించాడని అన్నారు. భార్య తిరిగి రాకపోవడం వల్ల తీవ్ర మనోవేదనకు గురైన రాజ్ కుమార్ మార్చి 18న ఇంట్లో ఉన్న గుర్తుతెలియని గడ్డి మందు తాగాడని, విషయం తెలుసుకున్న అతని అన్న మగ్గిడి ప్రసాద్ రాజ్ కుమార్‌ను వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న రాజ్ కుమార్ మార్చి 18న రాత్రి మృతి చెందాడని పేర్కొన్నారు. ఘటనపై రాజ్ కుమార్ తండ్రి మగ్గిడి బాలక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేన్నెల ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

**ఎస్ఐ కిరణ్ కుమార్**



**ప్రజాపక్షం/తాండూర్:** రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని తాండూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. కిరణ్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని రేచిని గ్రామంలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది దళారులు మాయ మాటలు చెప్పి ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారని, అవి వాడితే పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల దుకాణాల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిషేధిత విత్తనాలు విక్రయించడమో, నిల్వ ఉంచడమో కనిపిస్తే వెంటనే తాండూర్ పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.

## క్వార్టర్ల కేటాయింపు



**ప్రజాపక్షం/మందమర్రి** : మందమర్రి ఏరియా సిఇఆర్ క్లబ్‌లో సింగరేణి ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వా ర్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 93 క్వార్టర్లు కేటాయించగా, 54 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీనియారిటీ ప్రకారం 21 మంది ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్లు కేటాయించామని పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఒటు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డిజిఎం (ఐఇడి) రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటు అవసరం

**శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్**



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్** : నేరాల నియంత్రణలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక స్ట్రీట్ వెండర్లకు అవగాహన కల్పిస్తూ, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి వ్యాపార స్థానం ముందు సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు వెంట వ్యాపారం చేసే చిన్న వ్యాపారులు, స్ట్రీట్ వెండర్లు ట్రాఫిక్ సమస్యలు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, నేరాలను త్వరగా గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాల ద్వారా జరిగే ప్రయోజనాలను వ్యాపారులకు వివరించి, వాటి ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్థానిక వ్యాపారస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ చరిత్రాత్మక నిర్ణయం



**ప్రజాపక్షం/జైనూర్** : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాత్ రావ్ అన్నారు. బుధవారం సిర్పూర్ (యు) మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాత్ రావ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఖానాపూర్‌లో ఇంటి పట్టా వివాదం..

### కుంటుంబ కలహాలతో ముదిరిన వివాదం..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** నిర్మల్ జిల్లా,ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఇంటి పట్టా మార్పిడి చుట్టూ తీవ్ర వివాదం చోటుచేసుకుంది.కుటుంబ కలహాలతో ముదిరిన ఈ అంశం పోలీస్ స్టేషన్,మున్సిపల్ కార్యాలయం వరకూ వెళ్లినా,ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం దొరకలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శాంతినగర్‌లో నివసిస్తున్న ఆదేపు గణేష్, శంకర్ తమ బామ్మర్ది నందిరామయ్యపై తీవ్ర ఆరోపణలు చేశారు.2024లో నందిరామయ్య తన భార్య పేరుతో ఇంటి పట్టా మార్పిడి చేయించుకుని,తమపై ఒత్తిడి తేవడబేమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు.తమ తాత ముత్తాతల నుండి వారసత్వంగా వస్తున్న ఆస్తిని అక్రమంగా మార్చేశారని,అధికారుల సహకారంతోనే ఈ మార్పిడి జరిగిందని వారు ఆరోపించారు.అధికారులపై తీవ్ర ఆరోపణలు ఇంటి పట్టా మార్పిడి సాధారణ ప్రక్రియ కాదు.సంబంధిత శాఖల అనుమతి లేకుండా ఇది జరగదని తెలుసు, కానీ, మేము ఎక్కడా సంతకం పెట్టలేదు.అలా అయితే నందిరామయ్య భార్య పేరుకు ఎలా మారిందీ.?దీనికి అధికారుల ప్రమేయం స్పష్టం గా కనిపిస్తోంది.అధికారులు న్యాయంగా వ్యవహరిస్తే,మేము ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చేది కాదు..అని గణేష్,శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈవివాదం రోజు రోజుకు ముదురుతోంది.బాధితులు న్యాయ పోరాటానికి సిద్ధమవుతుండగా,అధికారులు మౌనం వహించడం ఆందోళన కలిగించే అంశంగా మారింది.పట్టా మార్పిడి చట్టబద్ధంగా జరిగిందా?అక్రమమా? దీనిపై సమగ్ర విచారణ జరిపి



బాధితులకు న్యాయం చేయాలి అని గణేష్,శంకర్ డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం,సంబంధిత శాఖలు ఈ అంశంపై ఎలా స్పందిస్తాయో చూడాలి.పట్టా మార్పిడి ప్రక్రియలో అక్రమాలు జరిగాయా? అధికారుల ప్రమేయం ఉందా.?అనే దానిపై బాధితులు వాపోతున్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలోని మానవ హక్కుల పరిరక్షణ కమిటి కార్యాలయంలో రాష్ట్ర వైస్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మాజీ న్యాయమూర్తి శ్రీ ఎం.ఏ సలీం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అనేది మానవునికి ఎంతో విలువైనదని,పేద ప్రజలు తమరికి కావలసిన సమాచారాన్ని లేదా వారి కావలసిన సేవలను మానవ హక్కుల పరిరక్షణ కమిటీకి ఫిర్యాదు చేస్తే వారికి కమిటీ పూర్తి సహాయ సహకారాలు ఉచితంగా అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర వైస్ చైర్మన్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అలాగే గ్రామా లలో మారుమూల గ్రామాలలో కమిటీలు నిర్వహించి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాధిక్,డివిజన్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్ లు పాల్గొన్నారు.


## స్టార్ బీజ్ కంపె రైతు ప్రదర్శన క్షేత్రం



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలలోని బోరిగామ గ్రామము లో స్టార్ బీజ్ కంపెనీ వారు మొక్కజోన్న స్టార్ 65 పైన బొరేగాం లో రైతు ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది,ఇందులో దాదాపు 200 మంది రైతులు పాల్గొన్నారు.ఎకరానికి 40 క్వింటల్ పైన దిగుబడి వస్తుందని,ఇది కత్తెర పురుగును,గాలికి వానకు పడిపోకుండా ఉంటుందని,మార్కెట్లో స్టార్ 65కు ఎక్కువ రేటు పలుకుతుందని రైతులు చెప్ప డం జరిగింది,ఇందులో కంపెనీ రీజినల్ మేనేజర్రవిరాథోడ్,సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి, మహేష్,రాజశేఖర్,డిస్ట్రిబ్యూటర్లక్ష్మా రెడ్డి, నరేష్ రెడ్డి,రైతు తా ను ఇప్పటివరకు వేసిన పలు కంపెనీ వెరైటీ ల మొక్కజొన్న కంటే స్టార్ 65 మొక్కజొన్న బాగుందని పలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

### : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనా నిధులను.పారదర్శకంగా వినియోగించాలని సూచించారు.మున్సిపాలిటీల వారిగా కేటాయించిన నిధులు,చేపట్టిన పనులు,ఖర్చు చేసిన నిధులు,అందుబాటులో ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.మున్సిపల్ కార్యాలయాలు,తదితర భవంతుల విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించాలన్నారు.అధికారులంతా ఆదాయ సృష్టిపై దృష్టి సాధించాలన్నారు.మున్సిపాలిటీల పరిధిలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు.సుందరీకరణ పనులను చేపట్టి ప్రజలను పార్కులకు వచ్చే విధందగా ఆకర్షించాలన్నారు.పార్కుల్లో పచ్చదనం పెంపొందించలన్నారు.గేట్లు,గోడలకు పెయింటింగ్ వేసి, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.పట్టణ వాసులను భాగస్వామ్యం చేస్తూ,పార్కులకు అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్నారు.మున్సిపల్ శాఖకు సంబంధించి వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో అదనసే కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,నిర్మల్,ఖానాపూర్,బైంసా మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్,జాదవ్ కృష్ణ,రాజేష్ కుమార్,మున్సిపల్ అధికారులు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో నిర్మల్ ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా..



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** ఐఆర్డిఏ,కేంద్ర ప్రభుత్వం,భారతీయ జీవిత బీమా సంస్థలు అవలంబిస్తున్న మొండివైఖరికి నిరసనగా బుధవారం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో చేపట్టిన దేశ వ్యాప్త ఎల్ఐసి ధర్నాలో నిర్మల్ ఎల్ఐసి ఏజెంట్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మల్ లియాపి అధ్యక్షలు గాండ్ల.నారాయణ, ప్రధాన కార్యదర్శి పుప్పాల.భాస్కర్ లు మాట్లాడుతూ పాలసిదారుకు పాలసీ పై బోనస్ పెంచడం, క్లాబాక్,ఎస్.ఏ తగ్గించడం,జిఎస్టి ఎత్తివేయడం వంటి అంశాలపై ధర్నాలో కోశాధికారి ముజ్జిగ వినోద్ కుమార్, మాడ.చిన్నయ్య, పోతగంటి మల్లేశం, బ్రహ్మవత్.రామారావు, కమతాల.శ్రీనివాస్, సందు రాజేశ్వర్, దాదాపు 50 మంది ఏజెంట్లు పాల్గొన్నాడం జరిగింది అన్నారు.

## గుప్పెడు బియ్యం తో మస్కాపూర్ విద్యార్థుల ఔదార్యం



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** సాటి మనిషి ఆపదలో ఉన్న పరిస్థితిని గమనించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చి,గుప్పెడు బియ్యముతో తాము చదువుతో పాటు మానవత్వం లో కూడా ముందుంటామని మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు.ఇలా పోగైన 30 కిలోల బియ్యాన్ని దీంతోపాటు వారు జమచేసిన వెయ్యి రూపాయలను మస్కాపూర్ నిరుపేద షేక్ ఖలీల్ కు బుధవారం పాఠశాలలో అందచేసారు.నిరుపేద ఖలీల్ ప్రతి రోజు ఆకలి తీర్చుకునేందుకు మధ్యాన్న బోజనము వద్దకు రావడము గమనించిన విద్యార్థులు ఆయన కుటుంబ దీనావస్థను అడిగి తెలుసుకుని,గత వారం రోజులుగా వారి వారి ఇంటి నుండి గుప్పెడు బియ్యం తెచ్చి సంచిలో వేస్తూ సుమారు 30 కిలోల బియ్యాన్ని పోగు చేసారు.కొందరు విద్యార్థులు డబ్బులు తెచ్చి వెయ్యి రూపాయల వరకు జమ చేసారు.వీటిని ఖలీల్ కు అందచేసి తాము చదువుతో పాటు సాటి మనిషి కష్టములో కూడా తోడు ఉంటామని నిరూపించారు.ఈ సందర్భంగా ఖలీల్ చెమ్మిగిల్లిన కళ్ళతో పవిత్ర రంజాన్ మాసంలో విద్యార్థులు చేసిన ఈ సహాయము తమ కుటుంబం జీవితాంతం జ్ఞాపం ఉంచుకుంటామని కృతజ్ఞత తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,శోభారాణి,చందన, రవి, కిషన్ ప్రసాద్,లక్ష్మ ణ్ రావు,ఫరాజ్,షఫీ,రాజారెడ్డి,స్వప్న, గంగాధర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అన్నికుల సంఘాలకు భవనాలు ఉన్నాయని మాదిన కుల సంఘానికి భవనం లేకపోవడంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోలేకపోతున్నామని తెలిపారు.వెంటనే స్థలం కేటాయించి భవనానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గాజుల రవి కుమార్, అడ్డిగ లక్ష్మ ణ్,బండి ఆనంద్,కత్తి నరేందర్,కత్తి సురేష్,శివ దాసరి,దర్శనం సాయన్న, పడిగెల గంగాధర్,సాయేందర్,రాజేష్ ఆర్ట్స్,సుంకె ప్రభాకర్,కత్తి విష్ణు,బిక్క రాజేశ్వర్,బందిశీల సాగర్ ఉన్నారు.

## ఎస్‌సి,బిసి రిజర్వేషన్ చరిత్రాత్మక నిర్ణయం

### .డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు అన్నారు.బీసీ రిజర్వేషన్ లు,ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ,సీతక్క,పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సమరసింహరెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మల్లారెడ్డి,రాష్ట్ర మహిళా కాం గ్రెస్ ఉపఅధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి,దర్శనం చిన్నయ్య,ఆలయ కమిటీ చైర్మన్ లు గంగోని భూరాజ్,కొండ శ్రీనివాస్,కొడుకులు శ్రీకాంత్ కొంద్రు రామ్ రెడ్డి,గాజుల రవి కుమార్, అయ్యన్నగారి పోశెట్టి,బండిశీల సాగర్,చిరంజీవి,నరేందర్,కత్తి సురేష్,కత్తి విష్ణు,బండి ఆనంద్ పాల్గొన్నారు.

## రాష్ట బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం : పిడిఎస్‌యూ

### నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దహనం

**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ అన్నారు.బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తు బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ..అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం అంటే 23108 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది.కాంగ్రెస్ ప్రభు త్వం తన మేణిఫెస్టో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించుకుంది దాన్ని కూడా అమలు చేయాలని పరిస్థితలుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ బడ్జెట్‌తో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం సాధ్యం కాదని అన్నారు.రాష్ట్రంలో విద్యాభివృద్ధి బాగుపడాలంటే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయవలసిందిగా రాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం లేనియెడల ఈ నెల 21న అసెంబ్లీ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. రాజు,నవీన్,వెంకటేష్ రాహుల్,కార్తీక్ పాల్గొన్నారు.

## దత్తత జిల్లాను మర్చిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/నేరడిగొండ :** అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపప ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లాకు మొండిచేయి చూపారని బుధవారం బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మజర్ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికలలో అనేక వాగ్దానాలు ఇచ్చి ఈ బడ్జెట్ సమావేశాలలోనైనా అదిలాబాద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చుకుంటారని అందరూ ఎదురు చూశారు.ఇప్పటికైనా ప్రత్యేక నిధులతోనైనా తమ మాటలను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ లోని పలు కాలనీలలో నెలకొన్న తాగునీటి సమస్యను త్వరగా పరిష్కరిం చాలని పలు పార్టీల నాయకులు బుధవారం బోథ్ ఎంపిడిఓ రమేష్, బోథ్ గ్రామ పంచాయితీ కార్య దర్శి అంజయ్యకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పలువురు మా జీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ముగిసిన మొదటి సంవత్సరం పరీక్షలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు 22తో ముగుస్తాయని తెలిపారు. బుధవారం జరిగిన పరీక్షల్లో మొత్తం 743 మంది విద్యార్థులు గైర్హజరయ్యారని జిల్లాలో మొత్తం 19349 మంది విద్యార్థులకు గాను 18606 మంద ఇవిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మొత్తం 96.2 శాతం విద్యార్థులు పరీక్షలు రా యగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు 53పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసి నట్లుజిల్లా విద్యాధికారి రవికుమార్ తెలిపారు.

## అసెంబ్లీలో మూడు బిల్లులు

ప్రజాపక్షం/నందిపేట్: రాష్ట్ర చరిత్రలోనే కాం గ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో మూడు బిల్లులు ప్రవేశపెట్టిన ఘనత చాటుకుందని నందిపేట్ మం డల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయ కులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచా రు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంపు, ఎస్సి ఉప కులాల వర్గీకరణ, నిరుద్యోగులకు రాజీవ్ యువశక్తి సబ్సిడి రుణాల గురించి మూడు బిల్లు లు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు ముఖ్య మంత్రికి కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీ కార్మికుల రక్త నమూనాల సేకరణ

ప్రజాపక్షం/ నందిపేట్ : నందిపేట్ గ్రామంలో జి ల్లా మలేరియా, మండల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సంయుక్తంగా బుధవారం జాతీయ కీటక జని త వ్యాధుల నియంత్రణలో భాగంగా రక్తం నమూ నాలను సేకరించారు. సిమెంటు, ఇటుక బట్టి ప్రాంత వాసుల నుండి రక్తం సేకరించినట్లు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. భాస్కర్, సురేందర్, భూమే శ్వర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన ధర్మశాల భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో గల శివాల యంలో బుధవారం నూతన ధర్మశాల భవనంకి భూమి పూజ చేశారు. ఈ భవనం కోసం రూ. 13లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి ముత్యాల సునీల్ రెడ్డికి శెట్పల్లి గ్రామ ప్రజల తర ఫున కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, ఇన్ఛార్జి గడ్డం అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్మ రంజిత్, మండల ఉపాధ్యక్షులు బద్దం దేవేందర్, బబ్బురి నవీన్, మెంచ శ్రీనివాస్, లక్మ మెంచ నవీన్, రాడే లింబన్న, సత్యం, చిన్నన్న పాల్గొన్నారు.

## ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం / మాక్లూర్ : మాక్లూర్ మండలం మాణిక్ బండార్ చక్కు దగ్గర బుదవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగా ధర్ మాట్లాడుతూ మహారాష్ట్ర, నాందేడ్లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాస భలో ఈనెల 21,22,23 తేదీల్లో జయప్రదం చేయా లని రైతులను ఆయన కోరారు. దేశానికి రైతే రాజు అని చెప్పుకుంటున్న పాలకులు ఇవాళ రైతులను నిలు వునా దోపిడి చేస్తున్నారని అన్నారు. నిజామాబాద్ ప సుపు రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వకుండా రైతు లను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కనీస మద్దతు ధర రూ. 20 వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమిలేని రైతులకు మూడు ఎకరాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసు కున్న లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీ నం చేసుకోవాలని ఆ భూమిని పేదలకు పంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆ యన ప్రభుత్వాన్ని కోరారు. నాందేడ్లో జరుగు అఖి ల భారత రైతు కూలీసంఘం ఏఐకెఎంఎస్ మూడవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నిజా మాబాద్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనాబడ్జెట్ అంటే ఇదే



ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇప్పటివరకు మెజార్టీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబ బంధువుల ఎదుగు దల కోసం వచ్చిన ప్రయోజనకరమైన బడ్జెట్ అని తెలంగాణ బీసీ జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఆదే ప్రవీన్‌కుమార్ తెలిపారు. మొదటి స్థానంఓ ఉండే బడ్జెట్ కూడా ఇదేనని, సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో మన ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్ర మార్క ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలం గాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అత్యంత ముఖ్యమైనదని కూడా ఇదేనని ఇటు మన రైతన్నలకు రైతు భరోసా కింద 18000 కోట్లు వ్యవసాయ శాఖకు ఇస్తూనే ఇంకా వ్యవసాయ శాఖకు కూడా 24000 కోట్లు ఇవ్వటం మామూలు విషయం కాదని ఇటు మన బీసీలకు 11000 కోట్లకు పైగా బడ్జెట్‌లో ప్రకటిం చటం చాలా సంతోషకరమని తెలిపారు. ఎస్సీ కుటుంబ బంధువులకు 40 వేల కోట్లకు పైనా, ఎస్టీ కుటుంబ బంధువులకు 17 వేల కోట్లకు పైనా బడ్జె ట్‌లో పెట్టడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. యువత కోసం 6000 కోట్లకు పైగా రాజీవ్ యువ వికాసం కింద ప్రకటించడం గొప్ప విషయం. విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు, ఎస్‌సి ఉప కులాల వర్గీకరణ ఆమోదం పొందిన సందర్భంగా ఈరోజు ఆలూరు మండల కేంద్రంలో మండల కాంగ్రె స్ అధ్యక్షులు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీనాయకులు పస్క నర్సయ్య, దేగాం కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

### ఆలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో సంబరాలు



ప్రజాపక్షం/మాక్లూర్ : ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలవేసి నివాళులు అర్పించారు. శాసనసభలో మూడు బిల్లులు బిసిలకు

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్‌కె చిన్నారెడ్డి

ప్రజాపక్షం/ఆర్మూర్: మండలంలోని చేపూర్ గ్రామం లో బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన మాట కోసం అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌, మహేశ్ కుమార్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అ ధ్యక్షులు దాసరి శ్రీకాంత్, బిసిసెల్ మండల అధ్యక్షులు కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిట్యాల పోశెట్టి, మాజీ స ర్పంచ్ ఇందూరు సాయన్న, మాజీ ఎంపిటిసి జన్నేపల్లి గంగాధర్, ఆరె రాజు, సొసైటీ మాజీ డైరెక్టర్ సారంగి శాంతి, సొక్కం సంజీవ్, డి. సాయన్న, రుక్మాజీ, బొబ్బిలి సుభాష్, రాందాస్, బబ్లు, బిసి సంఘం గ్రామ అధ్యక్షులు గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిన ప్రజా ప్రభుత్వం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : బడ్జెట్‌లో విద్యా రంగాన్ని ప్రజాప్రభుత్వం విస్మరించిందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంఘ జిల్లా అధ్యక్షులు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి రమణాచిరి తెలిపారు. బుధవారం అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జె ట్‌లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం నిధులతో 23108 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని రాష్ట్రీయ ఉపాధ్యా పండిత పరిషత్ తెలంగాణ తీవ్రంగా నిరసి స్తుందన్నారు. బడ్జెట్‌లో విద్యారంగ కేటాయింపులు పూర్తిగా అశాస్త్రీయమైనదని. అన్ని రంగాల అభివృద్ధికి మూలం విద్యారంగంమని ఒక వైపు చెబుతూనే విద్యా రంగానికి సరైన నిధులు కేటాయించకపోవటంతో పా లకుల డొల్లతనం అర్థమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కనీసం 20 శాతం నిధులు కేటాయి ంచి విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

## ఈనెల 30 నుంచి శ్రీ రామమఠంలో ఉత్సవాలు

ప్రజాపక్షం/ఎడపల్లి : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గల అతి పురాతన శ్రీరామ మఠంలో ఈ నెల 30వ తేది నుంచి ఏప్రిల్ 7వ తేది వరకు శ్రీ రామ నవమి ఉత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ మఠం నిర్వాహకులు తెలిపారు. ఎడపల్లి మండల కేంద్రంలో 369సంవత్సరాల క్రితం ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువైనటువంటి సమర్థ రామదాసు నిర్మించినటువంటి శ్రీ రామ మఠంలో ప్రతి ఏటా శ్రీ రామ నవమి ఉత్సవాలను ఘనంగా జరుపబడుతాయని మఠం పీఠాధిపతి సురేష్ ఆత్మారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్ పర్సన్ రజిత యాదవ్, సొంబ మహారాజ్, శంకర్ బాబా, రామారావు దేశ్‌ముఖ్, కరణం శ్రీనివాస్ రావు, నటరాజ్ గౌడ్, మల్లెపూల శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రమ, మఠం నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలు జారి బావిలో పడి హోంగార్డ్ మృతి

ప్రజాపక్షం/ఎడపల్లి : కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి కాలు జారి ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఒలేటి శ్రీనివాస్(42) హోం గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటు న్నాడు. మంగళవారం రాత్రి గ్రామ శివారులో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెం దాడు. తల్లి బాలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి

రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు: కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్నికొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలె క్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబం ధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఐకెపి సిసిలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, జడ్పీ సీఈఓ సాయగౌడ్, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## బడ్జెట్ పత్రాల దహనం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలంమొక్కుబ డిగా 7.5 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పాలిటె క్నిక్ కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయిం చిన 7.5 శాతం నిధులు ఉద్యోగుల జీతాలకు మాత్ర మే కేటా యించారన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రిఎంబర్స్ మెంట్ ఇవ్వకుండా పెంచిన కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకుండా నాణ్యమైన ఆహారాన్నిసంక్షేమ హాస్టల్‌లో అందించకుండా విద్యాభివృద్ధి ఏవిధంగా జరుగుతుందన్నారు.

## ఆంధ్రనగర్‌లో కంపోస్ట్‌షెడ్ పరిశీలన

ప్రజాపక్షం/ నందిపేట్ : నందిపేట్ మండలంలోని ఆంధ్రనగర్ గ్రామంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్ లను పరిశీలించారు. మొక్కలను సంరక్షించాలని, నీళ్లు మొక్కలకు అందించాలని ఎండాకాలం కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్మూర్ డివిఎల్‌పివో శివకృష్ణ, మండల పరిషత్ అధికారి లక్ష్మి ప్రసాద్ తదితరులు ఉన్నారు.